ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 28.04.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 26 రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలు కోసం భారతదేశం ఈ మధ్యాహ్నం ఫ్రాన్స్‌తో రక్షణ ఒప్పందంపై సంతకం చేయనుంది.

2. ఉగ్రవాద నిర్మూలనకు సంబంధించిన సైనిక వ్యూహం, సన్నాహాలపై చర్చించడానికి సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్, తదితర ఉన్నతాధికారులతో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సమావేశం జరిపారు.

3. ప్రతిష్టాత్మక పద్మ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాష్ట్రపతి భవన్ లో ప్రదానం చేయనున్నారు.

4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో ఈరోజు రాజస్థాన్ రాయల్స్ జట్టు , గుజరాత్ టైటాన్స జట్టుతో జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ఆడుతుంది.

**INDO-FRANCE RAFALE**

26 రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలు కోసం మన దేశం ఈ మధ్యాహ్నం ఫ్రాన్స్‌తో రక్షణ ఒప్పందంపై సంతకం చేయనుంది. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రిత్వ శాఖ అధికారులు, భారతదేశంలోని ఫ్రెంచ్ రాయబారి ప్రాతినిధ్యం వహిస్తారని , రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ భారత పక్షానికి ప్రాతినిధ్యం వహిస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. 26 రాఫెల్ మెరైన్ విమానాలలో 22 సింగిల్ సీటర్, నాలుగు డబుల్ సీటర్ విమానాలు ఉన్నాయి. వీటిని భారత నావికాదళం అవసరాలకు అనుగుణంగా రూ పకల్పన చేసి తయారు చేయనున్నారు. రాఫెల్

మెరైన్ విమానాల రాకతో, నావికాదళం బలం అనేక రెట్లు పెరుగుతుంది . ఈ యుద్ధ విమానాలను INS విక్రమాదిత్య, INS విక్రాంత్ వంటి విమాన వాహక నౌకలలో మోహరించనున్నారు. రాఫెల్ విమానాలలో అధునాతన ఆయుధ వ్యవస్థలు, క్షిపణులు పొదిగి ఉంటాయి.

**NSD**

**RAJNATH-CDS**

ఈనెల 22న పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా సైనిక సంసిద్ధత ముఖ్యమైన అంశాలను చర్చించడానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ – సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ అనిల్ చౌహాన్ తో సమావేశం జరిపారు . ఈ సమావేశంలో ఉగ్రవాద నిర్మూలనకు సంబంధించిన సైనిక వ్యూహం , సన్నాహాల గురించి జనరల్ చౌహాన్ రక్షణ మంత్రికి వివరించారని, ఈ సమావేశంలో BSF అధికారులు కూడా పాల్గొన్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇలా ఉండగా , భారత నావికాదళం నిన్న నౌకల విధ్వంసక క్షిపణి విన్యాసాన్ని విజయవంతంగా నిర్వహించింది . దేశ ప్రాదేశిక జలాలను కాపాడటానికి ఏ సమయంలోనైనా, ఎక్కడైనా, ఏ విధంగానైనా యుద్ధానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నట్లు నౌకాదళం స్పష్టం చేసింది.

**NSD**

**BANGLADESH-INDIA PAK**

కశ్మీర్ విషయంలో భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తతలకు శాంతి పరిష్కారం కనుగొనాలని బంగ్లాదేశ్ ఆకాంక్షించింది. దక్షిణాసియాలో శాంతి, సుస్థిర నెలకొనడానికి చర్చలు, దౌత్య సమావేశాలు జరగాలని కోరింది. దక్షిణాసియాలో శాంతిని కోరుకుంటున్నామని బంగ్లాదేశ్ విదేశాంగ సలహాదారు తౌహిద్ హుస్సేన్ స్పష్టం చేశారు. నిన్న ఆయన ఢాకాలో మీడియాతో మాట్లాడుతూ... భారత్, పాకిస్తాన్ లు చర్చలు, సంప్రదింపుల ద్వారా విభేదాలను పరిష్కరించుకుంటాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొన్ని దేశాలు ఇప్పటికే మధ్య వర్తిత్వ ప్రతిపాదనలు చేశాయని అంటూ తౌహిద్, ద్వైపాక్షిక చర్చలు ద్వారా గాని, మధ్య వర్తిత్వం

ద్వారా గాని ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గి శాంతి కొనసాగాలని తాము కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

**NSD**

**ARMY-FIRING LOC**

జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి నిన్న రాత్రి పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పులను మన సైన్యం సమర్థవంతంగా తిప్పి కొట్టింది. కుప్వారా, పూంచ్ ప్రాంతాలలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ పోస్టులు ఎటువంటి కవ్వింపు లేకుండా కాల్పులు జరిపాయని , భారత సైనిక దళాలు వేగంగా, సమర్థవంతంగా స్పందించాయని రక్షణ వర్గాలు తెలిపాయి.

**NSD**

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

## PREZ PADMA AWARDS:

ప్రతిష్టాత్మక పద్మ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈరోజు రాష్ట్రపతి భవన్ లో ప్రదానం చేస్తారు. దేశంలో అత్యున్నత పౌర పురస్కారాలు పద్మ విభూషణ్ , పద్మభూషణ్ , పద్మశ్రీ పురస్కారాలను కళలు , సామాజిక సేవ , ప్రజా వ్యవహారాలు , శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం , ఇంజనీరింగ్, వాణిజ్యం , పరిశ్రమలు , వైద్యరంగం , సాహిత్యం , విద్య , క్రీడలు మొదలైన రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి ప్ర దానం చేస్తారు. ఈ సందర్భంగా ప్రభుత్వం 139 పద్మ పురస్కారాలను ప్రకటిం చింది. వాటిలో 7 పద్మ విభూషణ్ , 19 పద్మభూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి . పద్మ విభూషణ్ పురస్కార గ్రహీతల్లో వయోలిన్ విద్వాంసుడు డాక్టర్ ఎల్ సుబ్రహ్మణ్యం , గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డి నాగేశ్వర్ రెడ్డి ఉన్నారు. పద్మభూషణ్ అందుకునే వారిలో ప్రసార భారతి మాజీ చైర్మన్ , ప్రముఖ సంపాదకుడు ఏ

సూర్య ప్రకాష్, ప్రముఖ సినీ నటులు అనంతనాగ్, నందమూరి బాలకృష్ణ, ఎస్ అజిత్ కుమార్, భరతనాట్యం నర్తకి శోభన చంద్రకుమార్, భారత హాకీ మాజీ కెప్టెన్ పి ఆర్ శ్రీజేష్ ఉన్నారు.

**NSD**

**J.P. NADDA**

మన దేశం క్యాన్సర్ చికిత్సలో పెద్ద ఎత్తున పురోగతి సాధిస్తోందని , పెద్ద ఎత్తున చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయడం , ముందస్తు రోగ నిర్ధారణను ప్రోత్సహించడంపై దృష్టి సారించిందని కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా అన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లోని ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో వి స్తృతపరిచిన క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభోత్సవం, అత్యాధునిక ట్రూ బీమ్ యూనిట్ ప్రారంభోత్సవంలో నడ్డా మాట్లాడారు. ప్రభుత్వ కృషితో, దేశంలో 90 శాతం మంది క్యాన్సర్ రోగుల కు ఇప్పుడు రోగ నిర్ధారణ జరిగిన 30 రోజుల్లోపు చికిత్సను ప్రారంభిస్తున్నారని పేర్కొన్న ప్రముఖ వైద్య పత్రిక 'ది లాన్సెట్' నివేదికను ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు.

**సౌండ్ బైట్ … నడ్డా**

**NSD**
**LOKAYUKYA:**

తెలంగాణ లోకాయుక్తగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ A. రాజశేఖర్‌రెడ్డి, ఉప లోకాయుక్తగా BS జగ్జీవన్ కుమార్ ఈఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోని రాజభవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లోకాయుక్త , ఉపలోకాయుక్తలతో ప్రమాణస్వీకారం చేయించారు. పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అయిదేళ్ళ పాటు, హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి హోదాలో లోకాయుక్త కొనసాగుతారు. జిల్లా మాజీ సెషన్స్ జడ్జి BS జగ్జీవన్ కుమార్ అయిదేళ్ళ పాటు ఉప లోకాయుక్తగా కొనసాగుతారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఇంకా ప్రభుత్వ సలహాదారులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో సహా పలువురు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**----MSL**

**PM MP ACCIDENT**:

మధ్యప్రదేశ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు లక్షల రూపాయల ఎ క్స్ గ్రేషి యా, గాయపడిన వారికి 50 వేల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మధ్యప్రదేశ్ లోని mandsaur లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతులకు, క్షతగాత్రులకు ప్రధానమంత్రి సహాయనిధి నుంచి ఈ ఎ క్స్ గ్రేషి యా చెల్లించనున్నారు. భక్తులను తీసుకువెడుతున్న ఒక వ్యాను నిన్న నారాయణగడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బావిలో పడిపోవడంతో కనీసం 11 మంది మరణించారు. ఇద్దరు పిల్లలతో సహా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. అదుపుతప్పి బైక్ను ఢీకొన్న వ్యాను 15 అడుగుల లోతున్న బావిలో పడిపోయిందని పోలీసులు తెలియజేశారు.

**NSD**

**MORN IPL:**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈరోజు రాజస్థాన్ రాయల్స్ జట్టు, గుజరాత్ టైటాన్స్ జట్టుతో జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా, నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 6 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ ను ఓడించగా, మరో మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ ను 54 పరుగుల తేడాతో ఓడించింది.

**NSD**

**DELHI VAY VANDANA CARDS**

కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి , ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాతో కలిసి ఈరోజు న్యూఢిల్లీలో ఢిల్లీ ప్రజల కోసం ఆయుష్మాన్ వయ వందన కార్డులను ప్రారంభిస్తారు. ఈ పథకం 70 ఏళ్లు , అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అందరూ సీనియర్ సిటిజన్లకు వారి సామాజిక-ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా 5 లక్షల రూపాయల వరకు

ఉచిత ఆరోగ్య వైద్య సేవలు అందిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మో ది నాయకత్వంలో , ఇప్పుడు ఢిల్లీలోని సీనియర్ సిటిజన్లు కూడా ఆయుష్మాన్ వయ వందన కార్డును పొందుతారని, తద్వారా కుటుంబ వైద్య ఖర్చులు తగ్గుతాయని హర్దీప్ సింగ్ పూరి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు.

**NSD**

**SKS MP-I 28.04.2025**

**CDS RAJNATH**

Defence Minister Rajnath Singh met Chief of Defence Staff (CDS) General Anil Chauhan yesterday to discuss important issues related to military preparedness in response to the Pahalgam terrorist attack, in which 26 tourists from various states were killed on April 22. The meeting, which took place at the Defence Minister's residence in Delhi, lasted for about 40 minutes. According to sources, General Chauhan apprised the Defence Minister about the military strategy and preparations regarding the elimination of terrorism during this time.

BSF officers were also present in Delhi yesterday for the meeting on key issues related to defence preparations. Director General of Border Security Force (BSF) Daljit Singh Chaudhary also visited the Home Ministry yesterday.

Meanwhile, the Indian Navy yesterday successfully carried out an anti-ship missile exercise, and said that it is fully prepared for combat at anytime, anywhere and in any manner to safeguard the maritime interests of the country. This missile test was conducted from the Indian Naval ships. This anti-ship firing drill conducted by the Navy has re-validated the readiness of the platform, systems and personnel for conducting long-range precision offensive strikes. The Navy said that they have carried out several successful anti-ship missile firings to demonstrate the readiness of the personnel.

<>**IANS/0421 HRS**

**SKS MP-I 28.04.2025**

**PREZ PADMA AWARDS**

President Droupadi Murmu will present the Padma Awards at the first

Civil Investiture Ceremony at Rashtrapati Bhavan this evening. Padma Awards - one of the highest civilian awards of the country, are conferred in three categories - Padma Vibhushan, Padma Bhushan and Padma Shri. The awards are given in various disciplines and fields of activities including art, social work, public affairs, science and engineering, trade and industry, medicine, literature and education, sports, and civil service. On the eve of Republic Day this year, Government had announced 139 Padma Awards which comprises of seven Padma Vibhushan, 19 Padma Bhushan and 113 Padma Shri Awards. Prominent Padma Bhushan Awardees are Violinist and composer Dr L Subramaniam and gastroenterologist D Nageswar Reddy. Among Padma Bhushan Awardees are eminent editor and former Prasar Bharati Chairman A Surya Prakash, cine actors Anant Nag, Nandamuri Balakrishna and S Ajith Kumar, Bharatnatyam Dancer Shobana Chandrakumar and former Indian Hockey team captain P R Shreejesh.

<><><>**ANUPAM MISHRA/MAIL/0529 HRS**

**J.P. NADDA**

Union Health Minister J.P. Nadda said that India is making big strides in cancer care, with a focus on setting up large-scale treatment centers and promoting early diagnosis. Mr Nadda was speaking at the inauguration of the expanded Cancer Institute and the launch of the state-of-the-art True Beam Unit at the Government Cancer Hospital in Chhatrapati Sambhajinagar in Maharashtra. He quoted a report by the recognized medical journal 'The Lancet', which said that with the Government's efforts, 90 percent of cancer patients in India are now starting their treatment within 30 days of diagnosis.

**[(null) - 0815-JP NADDA - ]**

**MN:HC DP-I 28.04.2025**

**BANGLADESH-INDIA PAK**

Bangladesh favors a peaceful resolution to the India-Pakistan tensions over Kashmir, emphasizing dialogue and diplomacy as the means to ensure peace and stability across South Asia, said Bangladesh Foreign Affairs Adviser Touhid Hossain. "Our position is clear …we want peace across South Asia," Touhid told reporters on Sunday in Dhaka during a media briefing. "We hope they (India and Pakistan) resolve their differences through dialogue and consultation. Some countries have already offered mediation proposals. Regardless of whether it is through bilateral talks or mediation, we want to see tensions reduced and peace

maintained," he said. On the possible impact of India-Pakistan tensions on Bangladesh, Hossain noted that in today's interconnected world, regional developments inevitably have some degree of influence on all countries, reports Bangladesh Sanghbad Sangstha (BSS).

<><>**Navalsang Parmar/ Dhaka/MAIL/1042 HRS**

**MN DP-I 8.04.2025**

**INDO-FRANCE RAFALE**

India is all set to sign a defence deal with France this afternoon for the procurement of 26 Rafale Marine fighter aircrafts. Sources said that officials from Defence Ministry and the French Ambassador to India will represent the two sides at the signing event. Defence Secretary Rajesh Kumar Singh is expected to represent the Indian side. Out of 26 Rafale Marine aircrafts, 22 will besingle seater and four double seater and these will be designed and prepared asper the requirement of the Indian Navy. With the induction of Rafale Marineaircrafts, the strength of the Navy will increase manifold and these fighter aircraft will be deployed in aircraft carriers like INS Vikramaditya and INS Vikrant. Rafale will be equipped with advanced weapon systems and missiles.

**<><><> Bhupendra/Diwaker/1047**

**SKS MP-I 28.04.2025**

**ARMY-FIRING LOC**

The Indian Army effectively responded to firing by Pakistan military along Line of Control in Jammu and Kashmir last night. Defence sources said, Pakistan Army posts fired unprovoked across the Line of Control in Kupwara and Poonch areas and the Indian troops responded swiftly and effectively.

<>**ANUPAM/0748**

**SKS MP-II 28.04.2025**

**MORN. IPL**

In IPL T20 Cricket, Royal Challengers Bengaluru defeated Delhi Capitals by 6 wickets at Arun Jaitley Stadium in Delhi last night. Chasing a target of 163 runs set by Delhi Capitals, Royal Challengers Bengaluru scored 165 for four in 18.3 overs. Krunal Pandya was the top scorer for Bengaluru who remained unbeaten with a quickfire 73 runs off 47 balls. Virat Kohli scored 51 runs. For Delhi Capitals, Axar patel took 2 wickets. Earlier, Royal Challengers Bengaluru won the toss and elected to bowl.

Batting first, Delhi Capitals scored 162 runs for 8 wickets in stipulated 20 overs. KL Rahul was the highest scorer for Delhi with 41 runs. For Royal Challengers Bengaluru, Bhuvneshwar Kumar scalped 3 wickets. Krunal Pandya was declared Player of the Match. In another match earlier yesterday, Mumbai Indians defeated Lucknow Super Giants by 54 runs at Wankhede Stadium in Mumbai. Chasing the target of 216, Lucknow scored only 161 runs losing all wickets in stipulated 20 overs. Today, Rajasthan Royals will clash with Gujarat Titans at Swai Mansingh Stadium in Jaipur at 7.30 pm.

<>**NET/CB/0455 HRS**

**MN DP-I 28.04.2025**

**DAY. DELHI VAY VANDANA CARDS**

**Union Minister for Petroleum and Natural Gas Hardeep Singh Puri, along with Delhi Chief Minister Rekha Gupta, launched the Ayushman Vay Vandana Cards for Delhiites in New Delhi today.** The scheme provides 5 lakh rupees free health cover to all senior citizens of the age 70 years and above irrespective of their socio-economic status. The senior citizens of the age 70 years and above belonging to families already covered under AB PM-JAY get an additional top-up cover up to 5 lakh rupees per year for themselves. **Lok Sabha MPs of Delhi and Cabinet Ministers in Delhi government were present at the launch event.** The newly formed BJP government, in its 100-day action plan, had announced it would enrol at least 1 lakh beneficiaries under the insurance scheme within 30 days. On October 29, 2024, Prime Minister Narendra Modi had announced expansion of Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana (AB PM-JAY) to include all senior citizens aged 70 years and above. Under the expansion, all senior citizens aged 70 years and above are receiving “Ayushman Vay Vandana Card” which helps them avail healthcare benefits.

**<><>AKSHIT/PHONE/ANUPAM/1150**